నాలుగు వేల పెండింగ్ చలానా కోసం
నా కారునే ఆపుతావా..

- ట్రాఫిక్ పోలీసులపై కారు ఓనర్ చిందులు
- పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు



ట్రాఫిక్ ఎస్ఐ మోజీరాంతో వాగ్వాదానికి దిగిన వాహనదారుడు ఆరిఫ్

పంజాగుట్ట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): 'నాలుగు వేల పెండింగ్ చలానా కోసం నా కారునే ఆపుతావా' అంటూ ట్రాఫిక్ పోలీసులపై ఓ కారు ఓనర్ చిందులేశారు. ఎర్రమంజిల్ చౌరస్తాలో గురువారం సాయంత్రం పంజాగుట్ట ట్రాఫిక్ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అదే సమయంలో షేక్‌పేటకు చెందిన ఆరిఫ్ తార్ (నెంబర్ టీఎస్09 ఎఫ్‌యూ 0786) వాహనంలో ఖైరతాబాద్ వైపు నుంచి బంజారాహిల్స్ వైపు వెళ్తున్నాడు. అన్ని వాహనాలను ఆపి పెండింగ్ చలానాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మోజీరాం తార్ వాహనాన్ని కూడా ఆపి తనిఖీ చేసి రూ. 4వేల వరకు చలానాలు పెండింగ్ ఉన్నట్లు గుర్తించారు. పెండింగ్ చలానాలు కట్టాలని పోలీసులు ఆరిఫ్‌కు సూచించారు. దీంతో రెచ్చిపోయిన ఆరిఫ్ 'నాలుగు వేల రూపాయల పెండింగ్ చలానా కోసం నా కారు ఆపడానికి మీకు ఎన్ని గుండెలు.. నా ఇంట్లో కారుకు రూ.16వేల పెండింగ్ చలానా ఉంది.. ఎవరూ అడగలేదు.. నన్నే ఆపుతావా.. నగదు రెండు నిమిషాల్లో ట్రాన్స్‌ఫర్ చేయిస్తా' అంటూ ట్రాఫిక్ పోలీసుల మీద చిందులేశాడు. దీంతో ఖైరతాబాద్- పంజాగుట్ట మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్ సిబ్బంది కారు ముందు టైరుకు వీల్ క్లాంప్ వేశారు. చలానా డబ్బులు చెల్లించిన తర్వాతే వాహనాన్ని తీసుకెళ్లాలని అతనికి సూచించారు. అదే సమయంలో వీవీఐపీ మూవ్‌మెంట్ ఉండడంతో పోలీసులు వాహనాన్ని పంజాగుట్ట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసులు పంజాగుట్ట శాంతిభద్రతల విభాగం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. చివరికి ఆరిఫ్ పెండింగ్ చలానాలు చెల్లించినట్లు తెలిసింది.

డాక్టర్ షూ చోరీ.. పాత నేరస్థుడి అరెస్ట్



నిందితుడు మహేష్

పంజాగుట్ట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): సోమాజిగూడ యశోదా ఆస్పత్రిలో డాక్టర్ షూను చోరీ చేసిన పాత నేరస్థుడిని పంజాగుట్ట పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటకు చెందిన మిర్యాల మహేష్(22) పాత నేరస్థుడు. సోమాజిగూడలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. గతంలో సోమాజిగూడలోని ఓ ఆస్పత్రిలో వార్డ్ బాయ్‌గా పని చేసేవాడు. అతని పని తీరు నచ్చక, దొంగతనం చేస్తున్నాడని రెండు నెలల క్రితం పని నుంచి తొలగించారు. అతని వ్యవహారశైలితో విసిగిపోయిన తల్లిదండ్రులు ఇంటికి కూడా రానివ్వడం లేదు. దీంతో హాస్టల్‌లో ఉంటూ దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఎప్పటిలానే ఈనెల 26న సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో ఓ వైద్యుడి షూను(4వేల విలువైన) దొంగలించాడు. వాటిని వేసుకుని రాజ్‌భవన్ రహదారి వైపు వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తరువాత ఆ వైద్యుడు వచ్చి షూ కోసం చూడగా కనిపించలేదు. సెక్యూరిటీ సిబ్బంది సీసీ ఫుటేజీని పరిశీలించగా ఓ యువకుడు వాటిని వేసుకుని పోతున్నట్టు గుర్తించి పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి మహేష్‌ను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. అతని వేలిముద్రలు సేకరించి, తమ వద్ద ఉన్న వేలిముద్రలతో సరి చూడగా పాత నేరస్థుడని తేలింది. అతని వద్ద నుంచి దొంగిలించిన షూతో పాటు ఒక ఐ ఫోన్, ట్యాబ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించామని డీఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

నా అన్నతో కలిసి తిరిగితే చంపేస్తానంటూ యువతిపై దాడి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): 'నా అన్నతో కలిసి తిరిగినా.. పెళ్లి చేసుకున్నా.. చంపేస్తాను' అంటూ బెదిరించడమే కాకుండా యువతి పై విచక్షణా రహితంగా దాడి చేసిన యువకుడితో పాటు అతడి మామపై కేసు నమోదు అయ్యింది. బంజారాహిల్స్‌కు చెందిన ఓ యువతికి మూడు సంవత్సరాల క్రితం అర్షద్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరు ప్రేమించుకోవడంతో పాటూ సహజీవనం చేశారు. ఆ తర్వాత పెళ్లి చేసుకునేందుకు అర్షద్ నిరాకరించడంతో బాధిత యువతి పంజాగుట్ట, అబిడ్స్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇదిలా ఉండగా అర్షద్ కుటుంబసభ్యులు పెళ్లికి ఒప్పుకున్నారు. ఈనెల 25న అర్షద్ వెంగళరావుపార్కులో సదరు యువతితో మాట్లాడుతుండగా అతని సోదరుడు, మామ వచ్చారు. యువతిని కడుపులో తన్ని తీవ్రంగా కొట్టారు. అర్షద్‌ను వివాహం చేసుకోవద్దని బెదిరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడితో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి పదేళ్ల జైలు

రంగారెడ్డి కోర్టులు, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బాలుడితో అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడికి పోక్సో ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం పదేళ్ల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధించింది. పీపీ సునీత బర్ల కథనం ప్రకారం.. పహాడిషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ బాలుడు సోదరుడితో కలిసి ఆడుకుంటుండగా మహ్మద్ ఇద్రిస్ అనే వ్యక్తి అతడితో అసభ్యంగా ప్రవర్తించాడు. పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎమ్‌కే పద్మావతి నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష, రూ. 10 వేల జరిమానా విధించడంతో పాటు బాధితుడికి రూ. 3 లక్షల నష్టపరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మారేడుపల్లి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): పేకాట ఆడుతున్న ఓ ముఠాను మారేడుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. సీఐ ఎన్ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ మారేడుపల్లిలోని ఎరుకల బస్తీ వద్ద ఓ ఆలయం సమీపంలో బుధవారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న మారేడుపల్లి పోలీసుల బృందం అక్కడికి వెళ్లి 15 మంది పేకాటరాయుళ్లను అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.52,600ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పేకాట ఆడుతున్న జూదగాళ్లను గురువారం తెల్లవారు జామున అరెస్ట్ చేసిన ఘటన మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పరశురామ్ తెలిపిన వివరాల ప్రకారం.. శివరాత్రి రోజు అర్ధరాత్రి కళాసీగూడ రాజా ముదలియార్ స్ట్రీట్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్సై పరదేవీ జాన్ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి తన సిబ్బందితో కలిసి ఆ ఇంటిపై దాడి చేసి ఏడుగురిని పట్టుకుని వారి వద్ద నుంచి రూ.20,030 నగదును, ప్లేయింగ్ కార్డ్స్‌ను స్వాధీనం చేసుకుని సెక్షన్ 9(ఐ) టీఎస్ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశారు.

వేర్వేరు ప్రాంతాల్లో రైలు ఢీకొని ఇద్దరి మృతి

బర్కత్‌పుర, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మృతిచెందారు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగూడ, యాకుత్‌పురా రైల్వేస్టేషన్ల మధ్య 60 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో సంఘటనలో ఫలక్‌నుమా శివరాంపల్లి రైల్వేస్టేషన్ల మధ్య 50 ఏళ్ల వయసు కల గుర్తుతెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు

స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయ్యేదెప్పుడో?

- నిర్మాణ దశలోనే ఆగిపోయిన పనులు
- బిల్లులు రావడం లేదని చేతులెత్తేసిన కాంట్రాక్టర్
- నెరవేరని ఎన్‌బీటీనగర్‌వాసుల కల



నిర్మాణంలో ఆగిపోయిన స్పోర్ట్స్ కాంప్లెక్స్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పదిహేను సంవత్సరాల పోరాటం తర్వాత ఎకరం ప్రభుత్వ స్థలం మిగిలింది. దీనిని కూడా ప్రభుత్వం మరో శాఖకు కేటాయించగా స్థానికులు వ్యతిరేకించారు. రోజుల తరబడి పోరాటం చేయడంతో ఆ స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కానీ, అప్పటి నుంచి నిర్మాణానికి ఆటంకాలు ఏర్పడుతూనే ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ. 9 కోట్లు కేటాయించింది. కానీ, నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో నిర్మాణ పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేశాడు. దీంతో బంజారాహిల్స్ ఎన్‌బీటీనగర్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ దశలోనే ఆగిపోయింది. దీంతో స్థానికుల ఆశ కలగానే మిగిపోయింది.

20 ఏళ్లుగా వివాదం

బంజారాహిల్స్ రోడ్డు నెంబరు.12లో ఉన్న ఎకరాల కొద్ది స్థలంపై చాలాకాలంగా వివాదం నెలకొంది. ప్రభుత్వం, ఓ ప్రైవేట్ వ్యక్తి మధ్య కోర్టులో వివాదం ఉండేది. ఇదిలా ఉండగానే వివిధ ప్రాంతాలకు చెందిన వలసొచ్చిన వారు ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు. ఎన్‌బీటీనగర్, ఎన్‌బీనగర్ బస్తీలు ఏర్పడ్డాయి. కానీ, అందరూ అభద్రతా భావంతోనే కాలం గడుపుతూ వచ్చారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్థలం ప్రభుత్వానిదేనని కోర్టు తీర్పునిచ్చింది. దీంతో ఎన్‌బీటీనగర్ గృహ నివాసాలు పోను ఎకరం ఖాళీ స్థలం మిగిలింది. దీనిని రక్షించుకోవాలని బస్తీవాసులు తీర్మానించుకున్నారు. ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేలా చేయాలని భావించారు. బస్తీవాసులు ఒకటి అనుకుంటే అప్పటి ప్రభుత్వం మరొకటి ఆలోచించింది. ఎకరంలో 1,500 గజాల స్థలాన్ని ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం నిర్మించేందుకు సంస్థకు కేటాయించింది. విషయం తెలుసుకున్న బస్తీవాసులు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. ఆమె కూడా ఇదే సరైన నిర్ణయమని భావించారు. ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయానికి వ్యతిరేకంగా స్థానికులతో కలిసి పోరాటం చేశారు. చివరకు ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకుంది. రెవెన్యూ చేతిలో ఉన్న స్థలం కాస్త జీహెచ్ఎంసీ చేతికి వచ్చింది.

ఈ యేడాది చివరి కల్లా అందుబాటులోకి..



పోరాడి సాధించుకున్న స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం మొదటి నుంచి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాం. అడుగడుగునా అవాంతరాలు ఎదురైనప్పటికీ అధిగమించాం. ఇప్పుడు నిధుల కొరత కారణంగా నిర్మాణాలు ఆగిపోయాయి. ఇటీవలే అధికారులతో జరిగిన సమావేశంలో నిధుల విషయమై చర్యలు తీసుకోవాలని ఆదేశించాం. ఎట్టి పరిస్థితుల్లో ఈ యేడాది చివరి కల్లా కాంప్లెక్స్‌ను పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం.

- గద్వాల్ విజయలక్ష్మి, మేయర్

కోట్ల నిధులు కేటాయించినా...

స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం పలుమార్లు ప్రతిపాదనలు చేయగా అప్పటి ప్రభుత్వం రూ. 9 కోట్లు కేటాయించింది. అనంతరం కొద్ది కాలానికి పనులను కాంట్రాక్టరుకు అప్పగించారు. పనులు మొదలయ్యాయి. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు స్లాబ్‌ల నిర్మాణం పూర్తయింది. వీటికే సుమారు రూ.2కోట్ల వరకు ఖర్చయ్యాయి. ఈ డబ్బును విడుదల చేయాలని కాంట్రాక్టర్ పలుమార్లు జీహెచ్ఎంసీకి విజ్ఞప్తి చేశాడు. కానీ, వారు పట్టించుకోలేదు. దీంతో కాంట్రాక్టర్ పనులు ఆపేసి చేతులెత్తేశాడు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఏకైక స్పోర్ట్స్ కాంప్లెక్స్ భవనం నిర్మాణ దశలో నిలిచిపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులు మాదకద్రవ్యాల బారినపడొద్దు

- జస్టిస్ విజయసేన్ రెడ్డి



అవార్డులు అందుకున్న వారితో జస్టిస్ విజయసేన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, తదితరులు

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మాదకద్రవ్యాల బారినపడి చెడిపోవద్దని జస్టిస్ బి.విజయసేన్‌రెడ్డి సూచించారు. ఎర్రగడ్డలోని వైభవం హాల్లో లయన్స్ క్లబ్ అంతర్జాతీయ ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ విజయసేన్ రెడ్డి హాజరై మాట్లాడారు. 15 నుంచి 25 ఏళ్ల వయసులో ఉన్న వారు ఎక్కువగా మాదకద్రవ్యాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. పిల్లల ప్రవర్తనలో అసాధారణ రీతిలో మార్పులు కనిపిస్తున్నా, సాధారణ స్థాయికి మించి డబ్బులు ఖర్చు పెడుతున్నా ఆ పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని సూచించారు. ఇలాంటి లక్షణాలు కనిపించగానే డీ అడిక్షన్ సెంటర్లను సంప్రదించి చికిత్సతో పాటు మానసిక కౌన్సెలింగ్ కూడా అందించాలని సూచించారు. పోలీసులు మాదకద్రవ్యాలు తీసుకుంటున్న వారితో పాటు సరఫరా చేస్తున్న వారినీ శిక్షించడంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ వి.తిరుపతిరెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ద్వారా వివిధసేవా కార్యక్రమాలు అందిస్తున్న వారికి అవార్డులను అందజేసినట్లు తెలిపారు. ఉత్తమ క్లబ్బు, ఉత్తమ అధ్యక్షులు, ఉత్తమ కార్యదర్శి, ఉత్తమ కోశాధికారి, బెస్ట్ హెల్త్ క్యాంపు, బెస్ట్ నీడ్, బెస్ట్ ప్రోగ్రాం, వంటి కేటగిరీలలో పురస్కారాలను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ లయన్ సూర్యరాజ్, సభ్యులు పీసీ ఓబుల్‌రెడ్డి, ప్రకాష్‌రావు, శ్రీనివాస్, జీవీ రమణరెడ్డి, డాక్టర్ ప్రబుల్లారెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

జనావాసాల్లోకి జింకపిల్ల



జింకపిల్లతో పోలీస్

కార్వాన్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): అభయారణ్యంలో ఉండాల్సిన జింకపిల్ల మెహిదీపట్నం గుడిమల్కాపూర్ ప్రధాన రహదారిపై గురువారం ప్రత్యక్షమైంది. దీనిని వీధికుక్కలు వెంబడిస్తూ దాడి చేసేందుకు ప్రయత్నించాయి. గమనించిన స్థానికులు వెంటనే వీధికుక్కలను చెదరగొట్టి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆసిఫ్‌నగర్ పోలీసులు జింక పిల్లను స్వాధీనం చేసుకొని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. జింకపిల్ల ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరైనా తీసుకొచ్చి ఇక్కడ వదిలారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గిరిజన శక్తి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీలు రద్దు

- వెంకటేష్ చౌహాన్

పంజాగుట్ట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): గిరిజన శక్తి వ్యవస్థాపక రిజిస్ట్రేషన్ కమిటీ సభ్యులందరి అభిప్రాయం మేరకు, ఉద్యోగులు, మేధావుల సూచనల మేరకు గిరిజన శక్తి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీలను రద్దు చేస్తున్నామని సంస్థ వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం.వెంకటేష్ చౌహాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ నిబంధనల ప్రకారం కమిటీ సభ్యుల పదవీ కాలం రెండేళ్లు మాత్రమే, కానీ గత నాలుగు సంవత్సరాలుగా కమిటీ కొనసాగుతుందని, దీనిపైన అభ్యంతరాలు వ్యక్తం అవడమే కాకుండా నూతన కమిటీ ఎన్నుకోవాలని డిమాండ్ వస్తుందని ఆయన తెలిపారు. అందుకే అన్ని కమిటీలు రద్దు చేశామని తెలిపారు. త్వరలోనే నూతన కమిటీలు వేస్తామని తెలిపారు. తనకు, వ్యవస్థాపక కమిటీ సభ్యులకు సంబంధం లేకుండా ఎవరైనా గిరిజన శక్తి పేరు వాడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ముగిసిన ఉపవాస దీక్షలు



ఖైరతాబాద్ ముద్రణాలయం ఎదురుగా ఉన్న శివాలయంలో పూజలు చేసిన కార్పొరేటర్ విజయారెడ్డి, తదితరులు



రాజ్‌నగర్ హనుమాన్ ఆలయంలో పూజల అనంతరం శివలింగం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): శివరాత్రి ఉపవాస దీక్షలు భక్తి శ్రద్ధలతో ముగిశాయి. పలు దేవాలయాల్లో బుధవారం రాత్రి జాగరణల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో గడిపారు. ఖైరతాబాద్ ముద్రణాలయం ఎదురుగా ఉన్న రామలింగేశ్వరాలయంలో భజనతో పాటు శివుడిని స్తుతిస్తూ పాటలు పాడారు. రాజ్‌నగర్ హనుమాన్ దేవాలయంలోని శివాలయంలో అభిషేకాలు, రుద్రాభిషేకాలు, లింగోద్భవకాల ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు రంగరాజాచార్యులు ఆధ్వర్యంలో వేడుకగా జరిగాయి. ఖైరతాబాద్‌లోని పలు శివాలయాల్లో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల వద్ద ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం అన్నదానం జరిగింది. ఆలయాల నిర్వాహకులు సాదు సందీప్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



శ్రీవారిని చిన్న శేష వాహనంపై ఊరేగిస్తున్న దృశ్యం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం శ్రీవారిని చిన్న శేష వాహనంపై, ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. వేసవి కావడంతో భక్తులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్ సింగ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు 11కేవీ ది హిందూ ఫీడర్ పరిధిలోని వెంకట్ ప్లాజా, ఒర్రా, కృష్ణా జువెల్లర్స్, పోచమ్మబస్తీ, పంజాగుట్ట ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 11కేవీ భరత్ నగర్ ఫీడర్ పరిధిలోని హెచ్‌పీ రోడ్, లక్ష్మీకళ, శ్రీరాములు థియేటర్స్ అశ్వనీ హెయిర్ ఆయిల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

రేపు సనత్‌నగర్‌లో ఉచిత నేత్ర చికిత్స శిబిరం

అమీర్‌పేట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): సంకేత్ ఆర్గనైజేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ సనత్‌నగర్, శంకర్ నేత్రాలయం ఆధ్వర్యంలో మార్చి 1న సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ వెనుక కూరగాయల మార్కెట్ వద్ద శనివారం ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు నేత్ర వైద్యుడు డాక్టర్ రవీందర్‌గౌడ్ తెలిపారు. గురువారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు, కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథిగా ఎస్ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ, గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా సనత్‌నగర్ సీఐ శ్రీనివాసులు, సాకేత్ ఆర్గనైజేషన్ ఫౌండర్ మురళీ ఫణికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శేషగిరిరావు, లైన్స్‌క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ ఓబుల్ రెడ్డి, రామశాస్త్రీ తదితరులు హాజరవుతారని రవీందర్ గౌడ్ తెలిపారు.

2న మధురానగర్‌లో..

పంజాగుట్ట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సోమాజిగూడ యశోద ఆస్పత్రి, మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ, క్లౌ డెంటల్ ఆస్పత్రిల సహకారంతో మార్చి 2న కాలనీలోని శ్రీ సాగి రామకృష్ణం రాజు కమ్యూనిటీ హాలులో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రతాప్‌రెడ్డి, కోడె సాంబశివరావు తెలిపారు. కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గ్యాస్ట్రాలజి, గైనకాలజీ, దంత, కంటి వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు, మధుమేహం, తదితర పరీక్షలు చేస్తారని తెలిపారు. కాలనీవాసులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

రైలు టికెట్లకు యూటీఎస్ యాప్

- 3 శాతం క్యాష్ బ్యాక్ పొందండి
- రైలు ప్రయాణికులకు సువర్ణవకాశం



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఊరెళ్లేందుకు రైల్వే స్టేషన్‌కు వెళ్తున్నారా, బుకింగ్ కౌంటర్ వద్ద రద్దీని చూసి భయపడుతున్నారా, మీకేం భయంలేదు, రైల్వే అధికారులు సువర్ణ అవకాశం కల్పించారు. అన్‌రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టం (యూటీఎస్) యాప్ ద్వారా టికెట్లు తీసుకుంటే 3 శాతం క్యాష్ బ్యాక్ వంటి సేవలు కల్పించింది దక్షిణ మధ్య రైల్వే. వినియోగదారుడికి అనుకూలమైన డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఊరెళ్లేందుకు రైల్వే స్టేషన్‌కు రావడం బుకింగ్ కౌంటర్ వద్ద రద్దీ ఉండడం చూసిన కొందరు ఏటీవీఎం (ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మిషిన్)లను ఆశ్రయిస్తున్నారు.

2016లో మొదలైన యూటీఎస్ సిస్టమ్

దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు 2016లో హైదరాబాద్ జంట నగరాల్లో 26 సబర్బన్ స్టేషన్‌లలో జోన్ వారీగా యూటీఎస్ మొబైల్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టింది. 2018 జూలైలో రైల్వేలోని అన్ని స్టేషన్లను యూటీఎస్ కవర్ చేస్తూ ప్లాట్‌ఫాం ప్రయాణ టికెట్లు బుకింగ్ కోసం అన్ని నాన్-సబర్బన్ స్టేషన్లకు ఈ సౌకర్యం విస్తరించబడింది. ఆధునిక టికెట్ వ్యవస్థలో యూటీఎస్ యాప్ ప్రయాణికులకు సులువుగా మారింది. రైల్వేలో రిజర్వ్ చేయని టికెట్లపై ప్రయాణించే వారికి ఇదోక వరమని చెప్పవచ్చు. డిజిటల్ ఇండియా విధానానికి అనుగుణంగా ఈ యాప్ నగదు రహిత లావాదేవీలను అనుమతిస్తుంది. అదే విధంగా ప్రయాణికులకు సులువుగా ఉండేందుకు ఆర్-వాలెట్, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పే, లేదంటే ఇంటర్నెట్ బ్యాకింగ్ వంటి డిజిటల్ మోడ్‌ల ద్వారా చెల్లించేందుకు వెసులుబాటు కల్పించారు. ప్రయాణికులకు ఇష్టం ఉంటే రూ. 20 వేల వరకు డిపాజిట్ చేసుకునే విధంగా సౌకర్యాల్ని కల్పించారు. ఆర్ వాలెట్ ద్వారా టికెట్లు కొనుగోలు చేసుకునే ప్రయాణికులకు రైల్వే యంత్రాంగం 3 శాతం క్యాష్ బ్యాక్ ఇస్తున్నారు.

పెరుగుతున్న ఆన్‌లైన్ సేవలు

ఆన్‌లైన్ టికెట్ల కొనుగోలు విషయంలో రోజు రోజుకు విక్రయాలు క్రమంగా పెరుగుతున్నాయి. యూటీఎస్ యాప్ ద్వారా 2023-24లో ఏప్రిల్ నుంచి జనవరి వరకు ఒక రోజులో 83.510 మంది ప్రయాణికులు సేవలు వినియోగించుకున్నారు. 2024-25 ఏడాదిలో ప్రతి రోజుకు 93,487 ప్రయాణికులు ఆన్‌లైన్ సేవలు వినియోగించుకున్న క్రమంలో 12 శాతం పెరిగిందని రైల్వే అధికారులు ప్రకటించారు.

యూటీఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి

స్మార్ట్‌ఫోన్ ఉన్న వారు దాదాపు రైలు ప్రయాణం కోసం ఇంటి నుంచే ఆన్‌లైన్ సేవలు వినియోగించుకుంటున్నారు. స్మార్ట్‌ఫోన్‌లో యూటీఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని టికెట్ కొనుకుని సులువుగా రైలు ప్రయాణం చేయవచ్చు. లేదంటే ప్రయాణికులు నేరుగా బుకింగ్ కౌంటర్ వద్దకు వచ్చి కౌంటర్ల వద్ద యూటీఎస్ క్యూ ఆర్ కోడ్‌ను వినియోగించుకోవచ్చు.

సనత్‌నగర్ డివిజన్‌లో రోడ్ల అభివృద్ధికి చర్యలు



సనత్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లక్ష్మి

అమీర్‌పేట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్‌లో తాగు నీరు, సీవరేజి, పైప్‌లైన్లతో పాటు సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ కొలను లక్ష్మి తెలిపారు. గురువారం జక్ కాలనీలోని సాయి దర్శన్ హోటల్ నుంచి అనంతరెడ్డి ఇంటి వరకు రూ.58 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను, సనత్‌నగర్ బస్టాండ్ ప్రాంగణంలో పరాషా హోటల్ పక్కన రూ. 19.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, ఏఈ జమీన్ భాష, డబ్ల్యూఐ భాస్కర్‌తో పాటు జక్ కాలనీ ప్రతినిధులు డాక్టర్ మల్లు ప్రసాద్, అనంతరెడ్డి, ఎక్స్ వార్డు మెంబర్ మల్లారెడ్డి, చందు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్జా ఖలీల్ బేగ్, షౌకత్, రాజు, వసీం, పురుషోత్తం, పద్మ పాల్గొన్నారు.

మందకృష్ణకు సన్మానం



ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డును అందుకున్న నేపథ్యంలో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 రాష్ట్ర అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అశ్విన్‌రెడ్డిలు ఆయనను కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు.

- ఎర్రగడ్డ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి)



భూ నిర్వాసితులను కలిసిన అదనపు కలెక్టర్ రాజేష్ కుమార్, జెసీ ముకుందరెడ్డి, ఆర్డీవో, ఎమ్మార్వో

భూ నిర్వాసితులతో అధికారుల గ్రామసభ

● పరిహారం పెంచాలని ప్రజల విన్నపం

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఎలివేటెడ్ కారిడార్ భూ నిర్వాసితుల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించి నష్టపరిహారం ఎక్కువగా అందజేసేందుకు కృషి చేస్తామని అదనపు కలెక్టర్ రాజేష్ కుమార్ అన్నారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి డైరీఫాం రోడ్డు వరకు 44వ జాతీయ రహదారిపై నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం భూసేకరణ పునరావాస పునరుపాధి కల్పనకు భూ నిర్వాసితులతో ప్రభుత్వ అధికారులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ల్యాండ్ అక్వేషన్ అధికారి రాజేష్ కుమార్, ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ అశోక్ కుమార్, జేసీ ముకుందరెడ్డి బుధవారం బోయిన్‌పల్లి చిన్నతోకట్టలోని కమ్యూనిటీహాల్‌లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు అధికారులతో మాట్లాడుతూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా తాము కోల్పోతున్న భూములకు ప్రభుత్వం అందజేసే నష్టపరిహారం అతితక్కువగా ఉందని, భూ నిర్వాసితులకు పరిహారం పెంచాలని సంబంధిత అధికారులను కోరారు. భూ నిర్వాసితులు ప్రతిపాదించిన ప్రతిపాదనలు విన్న ప్రభుత్వ అధికారులు సానుకూలంగా స్పందించి వారి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించి నష్టపరిహారం ఎక్కువగా అందజేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నిర్వాసితుల వద్ద నుంచి దరఖాస్తు పత్రాలు, వినతిపత్రాలను స్వీకరించారు.



సంతకాల సేకరణ పత్రాలను ప్రదర్శిస్తున్న మహిళలు

విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

● అడ్డగుట్టలో సంతకాల సేకరణ

అడ్డగుట్ట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం కేటాయించాలని కోరుతూ గురువారం అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్ రాం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమానికి తెలంగాణ తల్లుల సంఘం రాష్ట్ర కన్వీనర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వ ప్రాథమిక స్థాయి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను కల్పించేందుకు సంకల్పించింది. పదేళ్ల కాలంలో విద్యకు రాష్ట్ర బడ్జెట్‌లో సగటును కేవలం 6.6 శాతం నిధులను మాత్రమే కేటాయించిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 15 శాతం బడ్జెట్ విద్యకు కేటాయిస్తామని హామీ ఇచ్చినప్పటికి 2024-25 తొలి బడ్జెట్‌లో కేవలం 8.6 శాతం విద్యకు మాత్రమే కేటాయించిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం విద్యకు కేటాయించాలని రాష్ట్ర వ్యాపితంగా అన్ని మండలాల్లో మేధావులు ఉద్యోగులు గృహిణిలతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి సీహెచ్ లక్ష్మీనారాయణ, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధులు సువర్ణ, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.



సాయిబాబాని సత్కరిస్తున్న ఆలయప్రతినిధులు

ఆలయ అభివృద్ధికి నిధులు అందజేత

చిలకలగూడ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ డివిజన్ దూద్ బావి కాశీవిశ్వనాథ ఆలయలో బోర్‌వెల్ ఏర్పాటుకు టీపీసీసీ గ్రేటర్ ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా నిధులు అందజేశారు. గురువారం ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సాయిబాబా మాట్లాడుతూ ఆలయంలో నీటి సమస్య పరిష్కారానికి తన వంతుగా సొంత నిధులతో పవర్‌బోర్ వేయడానికి చర్యలు చేపట్టినట్లు, పరిసరాలు శుభ్రంగా వుంచి ఆధ్యాత్మిక భావన పెంపొందేలా చూడాలని సూచించారు. ఆలయ ప్రతినిధులు సాయిబాబాని శాలువతో సత్కరించారు.



అమావాస్యను పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మడిపడిగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం లాలాపేట్‌లోని బస్టాండ్ సమీపంలో అన్నదానం నిర్వహించారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి

పేకాటరాయుళ్ల అరెస్ట్

మారేడుపల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఓ ముఠాను మారేడుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. సీఐ ఎన్ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ మారేడుపల్లిలోని ఎరుకల బస్తీ వద్ద ఓ ఆలయం సమీపంలో బుధవారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న మారేడుపల్లి పోలీసుల బృందం అక్కడికి వెళ్లి 15 మంది పేకాటరాయుళ్లను అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి 52,600 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పేకాట ఆడుతున్న ఏడుగురిని గురువారం తెల్లవారు జామున అరెస్ట్ చేసిన ఘటన మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పరశురామ్ తెలిపిన వివరాల ప్రకారం... శివరాత్రి రోజు అర్ధరాత్రి కళాసీగూడ రాజా ముదలియార్ స్ట్రీట్‌లోని ఓ ఇంటిపై పేకాట ఆట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్సై పరదేవీ జాన్ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి తన సిబ్బందితో కలిసి ఆ ఇంటిపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకుని వారి వద్ద నుంచి రూ.20,030 నగదును, ప్లేయింగ్ కార్డ్స్‌ను స్వాధీనం చేసుకుని సెక్షన్ 9(ఐ) టీఎస్ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేశారు.

యువకుడి అదృశ్యం



ఎం.విక్రమ్

బౌద్ధనగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం... వారసిగూడ బ్రాహ్మణ బస్తీకి చెందిన ఎం.విక్రమ్(27) డిగ్రీ వరకు చదివి ఖాళీగా ఉంటున్నాడు. ఈ నెల మూడో తేదీన 12:30 నిమిషాలకు విక్రమ్ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. సెల్‌ఫోన్ స్విచ్చాఫ్ రావటంతో అతని కోసం కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తండ్రి ఎం.శంకర్ బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు టికెట్లకు యూటీఎస్ యాప్

● 3 శాతం క్యాష్ బ్యాక్ పొందండి
● రైలు ప్రయాణికులకు సువర్ణవకాశం



యూటీఎస్ క్యూ ఆర్ కోడ్‌ను వినియోగిస్తున్న ప్రయాణికుడు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఊరెళ్లేందుకు రైల్వే స్టేషన్‌కు వెళ్తున్నారా, బుకింగ్ కౌంటర్ వద్ద రద్దీని చూసి భయపడుతున్నారా, మీకేం భయంలేదు, రైల్వే అధికారులు సువర్ణ అవకాశం కల్పించారు. అన్‌రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టం (యూటీఎస్) యాప్ ద్వారా టికెట్లు తీసుకుంటే 3 శాతం క్యాష్ బ్యాక్ వంటి సేవలు కల్పించింది దక్షిణ మధ్య రైల్వే. వినియోగదారుడికి అనుకూలమైన డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఊరెళ్లేందుకు రైల్వే స్టేషన్‌కు రావడం బుకింగ్ కౌంటర్ వద్ద రద్దీ ఉండడం చూసిన కొందరు ఏటీవీఎం (ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మిషిన్)లను ఆశ్రయిస్తున్నారు.

2016లో మొదలైన యూటీఎస్ సిస్టమ్

దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు 2016లో హైదరాబాద్ జంట నగరాల్లో 26 సబర్బన్ స్టేషన్‌లలో జోన్ వారీగా యూటీఎస్ మొబైల్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టింది. 2018 జూలైలో రైల్వేలోని అన్ని స్టేషన్లను యూటీఎస్ కవర్ చేస్తూ ప్లాట్ ఫాం ప్రయాణ టికెట్లు బుకింగ్ కోసం అన్ని నాన్-సబర్బన్ స్టేషన్లకు ఈ సౌకర్యం విస్తరించబడింది. ఆధునిక టికెట్ వ్యవస్థలో యూటీఎస్ యాప్ ప్రయాణికులకు సులువుగా మారింది. రైల్వేలో రిజర్వ్ చేయని టికెట్లపై ప్రయాణించే వారికి ఇదొక వరమని చెప్పవచ్చు. డిజిటల్ ఇండియా విధానానికి అనుగుణంగా ఈ యాప్ నగదు రహిత లావాదేవీలను అనుమతిస్తుంది. అదే విధంగా ప్రయాణికులకు సులువుగా ఉండేందుకు ఆర్-వాలెట్, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పే, లేదంటే ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ మోడ్‌ల ద్వారా చెల్లించేందుకు వెసులుబాటు కల్పించారు. ప్రయాణికులకు ఇష్టం ఉంటే రూ. 20 వేల వరకు డిపాజిట్ చేసుకునే విధంగా సౌకర్యాల్ని కల్పించారు. ఆర్ వాలెట్ ద్వారా టికెట్లు కొనుగోలు చేసుకునే ప్రయాణికులకు రైల్వే యంత్రాంగం 3 శాతం క్యాష్ బ్యాక్ ఇస్తున్నారు.

పెరుగుతున్న ఆన్‌లైన్ సేవలు

ఆన్‌లైన్ టికెట్ల కొనుగోలు విషయంలో రోజు రోజుకు విక్రయాలు క్రమంగా పెరుగుతున్నాయి. యూటీఎస్ యాప్ ద్వారా 2023-24లో ఏప్రిల్ నుంచి జనవరి వరకు ఒక రోజులో 83.510 మంది ప్రయాణికులు సేవలు వినియోగించుకున్నారు. 2024-25 ఏడాదిలో ప్రతి రోజుకు 93,487 ప్రయాణికులు ఆన్‌లైన్ సేవలు వినియోగించుకున్న క్రమంలో 12 శాతం పెరిగిందని రైల్వే అధికారులు ప్రకటించారు.

యూటీఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి

స్మార్ట్‌ఫోన్ ఉన్న వారు దాదాపు రైలు ప్రయాణం కోసం ఇంటి నుంచే ఆన్‌లైన్ సేవలు వినియోగించుకుంటున్నారు. స్మార్ట్‌ఫోన్‌లో యూటీఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని టికెట్ కొనుకుని సులువుగా రైలు ప్రయాణం చేయవచ్చు. లేదంటే ప్రయాణికులు నేరుగా బుకింగ్ కౌంటర్ వద్దకు వచ్చి కౌంటర్ల వద్ద యూటీఎస్ క్యూ ఆర్ కోడ్‌ను వినియోగించుకోవచ్చు.

కమనీయం.. శివపార్వతుల కల్యాణం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం అత్యంత కమనీయంగా జరిగింది. మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి శివ పార్వతుల కల్యాణం చూసి తరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉజ్జయినీ మహంకాళి ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆలయ ట్రస్టు బోర్డు మాజీ సభ్యులు హాజరయ్యారు.



శివపార్వతుల కల్యాణం చేస్తున్న పండితులు

పలు ప్రాంతాల్లో అన్నదానం



చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

బౌద్ధనగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా గురువారం ఉదయం పలు ఆలయాల్లో అన్నదానం నిర్వహించారు. పార్సీగుట్ట న్యూఅశోక్‌నగర్ కాశీ విశ్వేశ్వర ఆలయం వద్ద జరిగిన అన్నదానంలో గ్రేటర్ వారాసిగూడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొమ్మ నరేందర్, ఆలయ ఇన్‌చార్జి గండి మృత్యుంజయ, అశోక్‌నగర్ బస్తీ అధ్యక్షుడు ఓంప్రకాశ్, పద్మా, లావణ్య, తదితరులు పాల్గొన్నారు. చిలకలగూడ కట్టమైసమ్మ, నల్లపోచమ్మ ఆలయం వద్ద నిర్వహించిన అన్నదానంలో ఆలయ కమిటీ సభ్యులు జంగిలి దేవేందర్‌యాదవ్, ఎం.జగన్‌రెడ్డి బి.శ్రీనివాస్, అమృత్, ప్రధాన అర్చకుడు తిరుమాలాచార్యులు, పాపాలాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మాదకద్రవ్యాల బారినపడి చెడిపోవద్దు

● జస్టిస్ విజయసేన్ రెడ్డి



అవార్డులు అందుకున్న వారితో జస్టిస్ విజయసేన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, తదితరులు

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మాదకద్రవ్యాల బారినపడి చెడిపోవద్దని జస్టిస్ బి.విజయసేన్‌రెడ్డి సూచించారు. ఎర్రగడ్డలోని వైభవం హాల్లో లయన్స్ క్లబ్ అంతర్జాతీయ ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ విజయసేన్ రెడ్డి హాజరై మాట్లాడారు. 15 నుంచి 25 ఏళ్ల వయసులో ఉన్న వారు ఎక్కువగా మాదకద్రవ్యాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. పిల్లల ప్రవర్తనలో అసాధారణ రీతిలో మార్పులు కనిపిస్తున్నా, సాధారణ స్థాయికి మించి డబ్బులు ఖర్చు పెడుతున్నా ఆ పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని సూచించారు. ఇలాంటి లక్షణాలు కనిపించగానే డీ అడిక్షన్ సెంటర్లను సంప్రదించి చికిత్సతో పాటు మానసిక కౌన్సెలింగ్ కూడా అందించాలని సూచించారు. పోలీసులు మాదకద్రవ్యాలు తీసుకుంటున్న వారితో పాటు సరఫరా చేస్తున్న వారినీ శిక్షించడంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ వి.తిరుపతిరెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ద్వారా వివిధసేవా కార్యక్రమాలు అందిస్తున్న వారికి అవార్డులను అందజేసినట్లు తెలిపారు. ఉత్తమ క్లబ్బు, ఉత్తమ అధ్యక్షులు, ఉత్తమ కార్యదర్శి, ఉత్తమ కోశాధికారి, బెస్ట్ హెల్త్ క్యాంపు, బెస్ట్ నీడ్, బెస్ట్ ప్రోగ్రాం, వంటి కేటగిరీలలో పురస్కారాలను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ లయన్ సూర్యరాజ్, సభ్యులు పీసీ ఓబుల్‌రెడ్డి, ప్రకాష్‌రావు, శ్రీనివాస్, జీవీ రమణరెడ్డి, డాక్టర్ ప్రబుల్లారెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి మృతి

బర్కత్‌పుర, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మృతి చెందారు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగూడ, యాకుత్‌పురా రైల్వే స్టేషన్ల నడుమ 60 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది .ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో సంఘటనలో ఫలక్‌నుమా శివరాంపల్లి రైల్వేస్టేషన్ల నడుమ 50 ఏళ్ల వయసు కల గుర్తుతెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



బీఎస్ఎన్ఎల్ సలహాదారుల కమిటీ సమావేశంలో బోర్డు సభ్యుడు కన్నాభిరాం

బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి: కన్నాభిరాం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లో అదనపు బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు, సికింద్రాబాద్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని బీఎస్ఎన్ఎల్ బోర్డు సమావేశంలో చర్చించానని బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు తుకారాంగేట్‌కు చెందిన సీహెచ్ కన్నాభిరాం తెలిపారు. గురువారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటున్న లక్షలాది మంది ప్రయాణికులకు అందుబాటులో ఉండేందుకు బీఎస్ఎన్ఎల్ సర్వీస్ అదనపు సెల్‌టవర్లు ఏర్పాటు చేయాలని తాను బీఎస్ఎన్ఎల్ భవన్‌లో జరిగిన సలహాదారుల కమిటీ సమావేశంలో వినతిపత్రం సమర్పించామని చెప్పారు. అడ్డగుట్టలో ఉన్న బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో కేవలం టెక్నిషియన్లకే పరిమితంగా ఉందని తుకారాంగేట్ మల్కాజిగిరి, సికింద్రాబాద్ మారేడుపల్లి మహేంద్రహిల్స్ , మెట్టుగూడ ప్రాంత వాసులు బీఎస్ఎన్ఎల్‌పై ఫిర్యాదు చేయాలంటే ప్యారడైజ్ వద్ద ఉన్న బీఎస్ఎన్ఎల్ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుందన్నారు. అడ్డగుట్టలో ఉన్న బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఫిర్యాదు కౌంటర్, బిల్లు కౌంటర్లు ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా బోర్డు సమావేవంలో చర్చించినట్లు తెలిపారు. 5జీ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ ఖాతాదారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్న విషయం బోర్డులో సూచనలిచ్చామన్నారు.

శస్త్ర చికిత్స జరిగిన వ్యక్తికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సాయిప్రసాద్‌గౌడ్

బౌద్ధనగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బౌద్ధనగర్ డివిజన్ పుల్లయ్యబావికి చెందిన నారబోయిన తిరుపతికి ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స జరిగింది. అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గురువారం అతని నివాసంలో బీజేపీ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు పి.సాయిప్రసాద్‌గౌడ్, ఎన్‌జీఓ సంతోష్‌తో కలిసి తిరుపతి దంపతులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.



ఎస్సై వీరస్వామిని అభినందించిన అరవింద్

ఎస్సై పదవీ విరమణ

తిరుమలగిరి ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బొల్లారం పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్సై వీరస్వామి గురువారం పదవీ విరమణ పొందారు. ఆయనను యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అరవింద్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజలకు దగ్గరగా ఉండి ఎన్నో సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో ప్రజలకు సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ సభ్యుడు రషీద్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాంధీ పాల్గొన్నారు.

డాక్టర్ షూ చోరీ.. పాత నేరస్థుడి అరెస్ట్

పంజాగుట్ట, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): సోమాజిగూడ యశోదా ఆస్పత్రిలో డాక్టర్ షూను చోరీ చేసిన పాత నేరస్థుడిని పంజాగుట్ట పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటకు చెందిన మిర్యాడ్డి మహేష్(22) పాత నేరస్థుడు. సోమాజిగూడలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. గతంలో సోమాజిగూడలోని ఓ ఆస్పత్రిలో వార్డ్ బాయ్‌గా పని చేసేవాడు. అతని పని తీరు నచ్చక, దొంగతనం చేస్తున్నాడని రెండు నెలల క్రితం పని నుంచి తొలగించారు. అతని వ్యవహారశైలితో విసిగిపోయిన తల్లిదండ్రులు ఇంటికి కూడా రానివ్వడం లేదు. దీంతో హాస్టల్‌లో ఉంటూ దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఎప్పటిలానే ఈనెల 26న సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో ఓ వైద్యుడి షూను(4వేల విలువైన) దొంగలించాడు. వాటిని వేసుకుని రాజ్‌భవన్ రహదారి వైపు వెళ్లిపోయాడు. కొద్ది సేపటి తరువాత ఆ వైద్యుడు వచ్చి షూ కోసం చూడగా కనిపించలేదు. సెక్యూరిటీ సిబ్బంది సీసీ పుటేజీని పరిశీలించగా ఓ యువకుడు వాటిని వేసుకుని పోతున్నట్టు గుర్తించి పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి మహేష్‌ను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. అతని వేలిముద్రలుసేకరించి, తమ వద్ద ఉన్న వేలిముద్రలతో సరి చూడగా పాత నేరస్థుడని తేలింది. అతని వద్ద నుంచి దొంగిలించిన షూతో పాటు ఒక ఐ ఫోన్, ట్యాబ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వ్యక్తి అదృశ్యం

హయత్‌నగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. హయత్‌నగర్ సాయినగర్ కాలనీలో నివసిస్తున్న పెరుమాళ్ల కమలాకర్(44) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. పని ఉందని గత ఆదివారం ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భార్య మణెమ్మ ఫోన్ చేయగా స్విచ్చాఫ్ వచ్చింది. అతడి ఆచూకీ లభించకపోవడంతో గురువారం హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయ్యేదెప్పుడో?

● నిర్మాణ దశలోనే ఆగిపోయిన పనులు
● బిల్లులు రావడం లేదని చేతులెత్తేసిన కాంట్రాక్టర్
● నెరవేరని ఎన్‌బీటీనగర్ వాసులకల



నిర్మాణంలో ఆగిపోయిన స్పోర్ట్స్ కాంప్లెక్స్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పదిహేను సంవత్సరాల పోరాటం తరువాత ఎకరం ప్రభుత్వ స్థలం మిగిలింది. దీన్ని కూడా ప్రభుత్వం మరో శాఖకు కేటాయించగా స్థానికులు వ్యతిరేకించారు. రోజుల తరబడి పోరాటం చేయడంతో ఆస్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ, అప్పటి నుంచి నిర్మాణానికి ఆటంకాలు ఏర్పడుతూనే ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ. 9కోట్లు కేటాయించింది. కానీ, నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడంతో నిర్మాణ పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేశాడు. దీంతో బంజారాహిల్స్ ఎన్‌బీటీనగర్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ దశలోనే ఆగిపోయింది. దీంతో స్థానికుల ఆశ కలగానే మిగిపోయింది.

20 ఏళ్లుగా వివాదం

బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12లో ఉన్న ఎకరాల కొద్ది స్థలంపై చాలా కాలంగా వివాదం నెలకొంది. ప్రభుత్వం, ఓ ప్రైవేటు వ్యక్తి మధ్య కోర్టులో వివాదం ఉండేది. ఇదిలా ఉండగానే వివిధ ప్రాంతాలకు చెందిన వలసొచ్చిన వారు ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు. ఎన్‌బీటీనగర్, ఎన్‌బీనగర్ బస్తీలు ఏర్పడ్డాయి. కానీ, అందరూ అభద్రతా భావంతోనే కాలం గడుపుతూ వచ్చారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్థలం ప్రభుత్వానిదేనని కోర్టు తీర్పునిచ్చింది. దీంతో ఎన్‌బీటీనగర్ గృహ నివాసాలు పోను ఎకరం ఖాళీ స్థలం మిగిలింది. దీన్ని రక్షించుకోవాలని బస్తీవాసులు తీర్మానించుకున్నారు. ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేలా చేయాలని భావించారు. బస్తీ వాసులు ఒకటి అనుకుంటే అప్పటి ప్రభుత్వం మరొకటి ఆలోచించింది. ఎకరంలో 1500 గజాల స్థలాన్ని ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం నిర్మించేందుకు సంస్థకు కేటాయించింది. విషయం తెలుసుకున్న బస్తీవాసులు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. ఆమె కూడా ఇదే సరైన నిర్ణయమని భావించారు. ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయానికి వ్యతిరేకంగా స్థానికులతో కలిసి పోరాటం చేశారు. చివరకు ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకుంది. రెవెన్యూ చేతిలో ఉన్న స్థలం కాస్త జీహెచ్ఎంసీ చేతికి వచ్చింది.

ఈ యేడాది చివరి కల్లా అందుబాటులోకి



పోరాడి సాధించుకున్న స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం మొదటి నుంచి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాం. అడుగడుగునా అవాంతరాలు ఎదరైనప్పటికీ అధిగమించాం. ఇప్పుడు నిధుల కొరత కారణంగా నిర్మాణాలు ఆగిపోయాయి. ఇటీవలే అధికారులతో జరిగిన సమావేశంలో నిధుల విషయమై చర్యలు తీసుకోవాలని ఆదేశించాం. ఎట్టి పరిస్థితుల్లో ఈ యేడాది చివరి కల్లా కాంప్లెక్స్‌ను పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం.

గద్వాల్ విజయలక్ష్మి, నగర మేయర్

కోట్ల నిధులు కేటాయించినా...

స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం పలు మార్లు ప్రతిపాదనలు చేయగా అప్పటి ప్రభుత్వం రూ. 9 కోట్లు కాంప్లెక్స్ కోసం కేటాయించింది. అనంతరం కొద్ది కాలానికి పనులను కాంట్రాక్టరుకు అప్పగించారు. పనులు మొదలయ్యాయి. గ్రౌండ్ ఫ్లోర్స్, మొదటి అంతస్తు స్లాబ్‌ల నిర్మాణం పూర్తయింది. వీటికే సుమారు రూ.2కోట్ల వరకు ఖర్చయ్యాయి. ఈ డబ్బును విడుదల చేయాలని కాంట్రాక్టర్ పలుమార్లు జీహెచ్ఎంసీకి విజ్ఞప్తి చేశాడు. కానీ, వారు పట్టించుకోలేదు. దీంతో కాంట్రాక్టర్ పనులు ఆపేసి చేతులెత్తేశాడు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఏకైక స్పోర్ట్స్ కాంప్లెక్స్ భవనం నిర్మాణ దశలో నిలిచిపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.